ప్రజాజ్యోతి
వరంగల్
ములుగు,మహబూబాబాద్, జనగామ, జయశంకర్ భూపాలపల్లి, వరంగల్, హన్మకొండ
శనివారం 31-05-2025 పేజీలు : 7

**వరంగల్** : జిల్లాలో చెరువులు, కుంటలు, రిజర్వాయర్లపై ఆధా రపడి జీవిస్తున్న మత్స్యకారులకు సకాలంలో ప్రభు త్వం ఉచిత చేప పిల్లలు పంపిణీ చేయక పోవడంతో ఇబ్బందులు పడుతున్నారు. గతేడాది ప్రభుత్వం ఆల స్యంగా టెండర్లు పిలవడం, టెండర్లు దక్కించుకున్న కాంట్రాక్టర్లు అక్టోబర్‌లో తక్కువ సైజు, నాణ్యత లేని చేప పిల్లలను సరఫరా చేయడంతో మత్స్యకారులు తిరస్కరించారు. చెరువుల్లో చేప పిల్లలు పోయకుండా తిప్పి పంపించారు. ప్రభుత్వం తిరిగి వాటి స్థానంలో నాణ్యత, నిర్ణీత సైజు గల చేప పిల్లలను పంపిణీ చేయలేదు. ఈ ఏడాది ముందస్తుగా రోహిణి కార్తెలోనే నైరుతి రుతు పవనాలు రాష్ట్రంలో ప్రవేశించాయి. దీంతో ఒక్క సారిగా వాతావరణం చల్లబడింది. ఈ వర్షాకాలం సీజన్‌లో భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణం కేంద్రం అ?ధికారులు ప్రకటించారు. అందుకు అనుగు ణంగా కేంద్ర ప్రభుత్వం మూడు నెలలకు సంబంధిం చిన రేషన్ బియ్యంను వచ్చే నెలలో వినియోగదారు లకు పంపిణీ చేసేందుకు సన్నద్ధమవుతున్నది. జూన్‌లో భారీ వర్షాలు కురిస్తే చెరువులు, కుంటలు, రిజర్వాయర్లు నిండే అవకాశాలున్నాయి. అప్పటి వరకు మత్స్యకారులకు చేప పిల్లలను పంపిణీ చేసేందుకు అన్ని ఏర్పాట్లు చేయాల్సి ఉండగా ప్రభుత్వం ఎలాంటి సన్నాహాలు చేయడం లేదు. టెండర్లను కూడా ఆహ్వా నించ లేదు. చేప పిల్లలనే పంపిణీ చేస్తారా, వాటికి బదులు నగదు మత్స్యకార సహకార సంఘాలకు అం దజేస్తారా అనే విషయమై స్పష్టత లేదు. మత్స్యకా రులకు ఉపాధి కల్పించాలనే ఉద్దేశంతో తెలంగాణ వచ్చిన తర్వాత బీఆర్ఎస్ ప్రభుత్వం వారి నుంచి చెరువులు, కుంటల లీజు డబ్బులు తీసుకోకపోవడమే గాకుండా, ప్రభుత్వమే ఉచితంగా చేప పిల్లల పంపిణీ చేపట్టింది. మొదట బాగానే చేప పిల్లల పంపిణీ జరిగి నప్పటికీ, ఆ తర్వాత పంపిణీలో జాప్యం జరగడంతో పాటు



# ఉచిత చేపపిల్లల పంపిణీ జరిగేనా?

- గత ఏడాది మూణ్ణెళ్ల ఆలస్యంగా సరఫరా - నాణ్యత లేవని తిప్పి పంపిన మత్స్యకారులు - చేప పిల్లలకు బదులు నగదు ఇవ్వాలని డిమాండ్

## రాష్ట్రాభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తున్నాం

- రాష్ట్ర అటవీ దేవాదాయ పర్యావరణ శాఖ మాత్యులు కొండ సురేఖ
- గ్రేటర్ వరంగల్ 19, 41 డివిజన్ లలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు

6 లో..



వరంగల్ సిటీ,మే30(ప్రజాజ్యోతి):
రాష్ట్ర అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తున్నామని రాష్ట్ర అటవీ దేవాదాయ పర్యావరణ శాఖ మంత్రి కొండ సురేఖ ఉద్ఘటించారు. శుక్రవారం వరంగల్ తూర్పు నియోజక వర్గ పరిధిలోని 19వ డివిజన్ వివేకానంద కాలనీలో 15వ ఆర్థిక సంఘం నిధులు రూ.50 లక్షల అంచనా వ్యయంతో చేపట్టనున్న స్ట్రామ్ వాటర్ డ్రైన్ పనులతో పాటు 41వ డివిజన్ లో ఎస్డిఎఫ్ నిధులు రూ.34 లక్షల అంచనా వ్యయంతో చేపట్టనున్న అభివృద్ధి పనులకు మంత్రి శంకుస్థాపన నిర్వహించారు.

## సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి



5 లో..

# లంబాడి హక్కుల పోరాట సమితి చలో ఖమ్మం కరపత్ర ఆవిష్కరణ

**నర్సంపేట, ప్రజాజ్యోతి**

నర్సంపేట లోని మదన్నపేట్ రొడ్ లోని సేవాలాల్ మహారాజ్ మందిర ప్రాంగణంలో లంబాడి హక్కుల పోరాట సమితి చలో ఖమ్మం కరపత్ర ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ సందర్భంగా లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తేజావత్ వాసు నాయక్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం లంబాడి భాష గోరుబోలిని ఎనిమిదవ షెడ్యూల్లో చేర్చాలని 10 శాతం గిరిజన రిజర్వేషన్లను కేంద్ర ప్రభుత్వం 9వ షెడ్యూల్లో చేర్చాలని ఎస్టీల రిజర్వేషన్ను కేంద్ర ప్రభుత్వం 7.5% నుండి 14% పెంచాలని తెలంగాణలో ప్రభుత్వం నిర్వహించిన కుల గణనలో లంబాడీల జనాభా బహిర్గతం చేయాలి గిరిజనులు సాగు చేస్తున్న పోడుభూముల సమస్యలను శాశ్వతంగా పరిష్కరించి పోడు భూములకు పట్టాలుమరియు లావని భూములకు పట్టాలు ఇవ్వాలని ప్రభుత్వం జారీచేసిన ట్రైబల్ వెల్ఫేర్ జీవో ఎంఎస్ నెంబర్ 18.తేదీ 16.7. 24 ట్రైబల్ అడ్వైజర్ కమిటీ ద్వారా ఏజెన్సీ ప్రాంతంలో 100 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని మైదాన ప్రాంతంలో ఎస్టీ ల కోసం ప్రతి జిల్లా కేంద్రంలో ఐటిడిఏ ఏర్పాటు చేయాలి నూతనంగా ఏర్పాటైన ఎస్టీ గ్రామపంచాయతీలను రెవెన్యూ పంచాయతీలుగా గుర్తించాలి. ఎస్టీల గ్రామపంచాయతీల అభివృద్ధి కోసం ప్రత్యేక బడ్జెట్ను కేటాయించాలి మరియు ఎస్టీల కోసం ఏర్పాటుచేసిన సబ్ ప్లాన్ నిధులను గిరిజనుల అభివృద్ధి కోసం ఖర్చు చేయాలి. ఎస్టీల



కోసం కేటాయించబడి పెండింగ్లో ఉన్న ట్రైకార్ రుణాలను తక్షణమే నిధులు కేటాయించి నిరుద్యోగులకు జాబ్ క్యాలెండర్ ప్రకటించి ఉద్యోగాల భర్తీ చేయాలి నిరుద్యోగుల సమస్యలను శాశ్వతంగా పరిష్కరించాలి పై డిమాండ్ల సాధనకు గిరిజన ప్రజలు విద్యార్థులు మేధావులు ఉద్యోగులు భారీ సంఖ్యలో హాజరై ఛలో ఖమ్మం సభను విజయవంతం చేయాలని పిలుపునిస్తున్నాం. ఈ కార్యక్రమంలో ఉమ్మడి వరంగల్ జిల్లా గౌరవఅధ్యక్షులు భూక్య జగన్ నాయక్,మోహన్ నాయక్, ఉద్యోగ సంఘాల అధ్యక్షులు గుగులోతు శీను నాయక్, ఖానాపురం మండలం గిరిజన ఉద్యోగ సంఘాల మండల అధ్యక్షులు పాల్గొన్నారు.

## ఖరీఫ్ సీజన్ రైతుల బ్యాంకు ఖాతాలలో

# రైతు భరోసా డబ్బులు జమ చేయాలి..

**జూన్ 3వ తేదీన కలెక్టర్ కార్యాలయం ముందు జరిగే ధర్నా జయప్రదం చేయండి**

**రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఈసంపల్లి బాబు..**

**నర్సంపేట, ప్రజాజ్యోతి**

రైతు భరోసా సమస్యల మీద జూన్ 3వ తేదీన కలెక్టర్ ఆఫీస్ ముందు జరుగు ధర్నా కార్యక్రమానికి రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొని ధర్నా ని జయప్రదం చేయాలని కోరుతూ నర్సంపేట ఆఫీసులో పోస్టర్ ఆవిష్కరణ విడుదల చేయడం జరిగింది. ఈ సందర్భంగా రైతు సంఘం జిల్లా కార్యదర్శి ఈసంపెల్లి బాబు మాట్లాడుతూ రైతాంగం యెడల రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్య ధోరణితోవ్యవహరిస్తున్నదని అన్నారు. ఎన్నికలకు ముందు ఎకరానికి 15వేల రూపాయలు రైతు భరోసా ఇస్తామని హామీ ఇచ్చి దానిని 12 వేలకు కుదించి గత సంవత్సరము ఖరీఫ్ సీజన్ డబ్బులు జమ చేయకపోవడమే కాక రబీ సీజన్లో కూడా డబ్బులు రైతులకు పూర్తిస్థాయిలో జమ చేయలేదని విమర్శించారు. గత సంవత్సరము జిల్లాలో 277,484 ఎకరాలు సాగు చేసిన 1,63, 831 మంది రైతులు రైతు భరోసకు అర్హులుగా గుర్తించగా వారికి 166,49,04000 జమ చేయాలి కానీ 2,02,316 ఎకరాలు సాగుచేసిన 1,41,362 మంది రైతులకు మాత్రమే 1213900000 రూపాయలు మాత్రమే జమ చేసినారు. ఇంకా 75,168 ఎకరాలు సాగుచేసిన 22 వేల 469 రైతులకు ఇప్పటికీ జమ కాలేదు. ఈ సంవత్సరము నైరుతి రుతుపవనాలు ముందే రావడంతో రైతులు విత్తనాలు వేసే కార్యక్రమము ప్రారంభించారు విత్తనాలకు ఇతర పెట్టుబడులకు ఉపయోగపడే విధంగా ఇంతకుముందు రైతుబంధు రైతుల అకౌంట్లో ముందే జమ అయ్యేది. కానీ రాష్ట్ర ప్రభుత్వము నేటి కూడా రైతు భరోసా గురించి ఆలోచిస్తున్నట్టుగా కనిపించట్లేదు. కావున వెంటనే రైతు భరోసా డబ్బులు రైతుల బ్యాంక్ అకౌంట్లలో జమ చేయాలని



డిమాండ్ చేశారు రైతుల ఎడల నిర్లక్ష్య ధోనితో వ్యవహరిస్తున్న రాష్ట్ర ప్రభుత్వం తన పద్ధతి మార్చుకొని రైతాంగానికి ఎలాంటి ఆంక్షలు లేకుండా మిగతా వారికి కూడా రెండు లక్షల వరకు రుణాలు మాఫీ చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా పంటలకు బోనస్ ఇస్తానని ఎన్నికల ముందు హామీ ఇచ్చారు కానీ ఒక సన్న ధాన్యానికి మాత్రమే కొంతమంది రైతులకు బోనస్ గత సంవత్సరం ఇచ్చినారు. అదే విధంగా పత్తి మొక్కజొన్న లాంటి పంటలకు బోనస్ ఇస్తానని చెప్పిన హామీని మర్చిపోయినట్లుగా కనిపిస్తుంది. ప్రభుత్వం రైతాంగం ఎడల తన విధానాన్ని సమీక్షించుకొని రైతులకు ఇచ్చిన మొత్తం హామీలను నేటికైనా అమలు చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు కొరబోయిన కుమారస్వామి జిల్లా కమిటీ సభ్యులు కట్కూరి శ్రీనివాసరెడ్డి కొలువుల శివ హన్మకొండ సంజీవ, పస్తం , గణిపాక ప్రశాంత్, గట్ల నరసింహ రాములు జగన్నాథం కార్తీక్ సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## కొలతల ప్రకారం పనిచేసి..

# గిట్టుబాటు కూలి పొందాలి

**- ఏపిఓ కుమారస్వామి**

కోడకండ్ల రూరల్, మే 30(ప్రజా జ్యోతి): ఉపాధి హామీ పథకంలో కూలీలు కొలతల ప్రకారం పని చేసి ప్రభుత్వం నిర్ధేశించిన దినసరి కూలి పొందాలని కోడకండ్ల ఏపిఓ కుమార్ స్వామి పేర్కొన్నారు. శుక్రవారం మొండ్రాయి గ్రామ పంచాయతీలో జరుగుతున్న ఫిష్ పాండ్ ఉపాధి హామీ పనులు తనిఖీ చేసి కూలీలు, సిబ్బందికి తగు సూచనలు, సలహాలు అందజేశారు. వేసవి దృష్ట్యా కూలీలు ఉదయం 6 గంటలకు పనులకు హాజరై త్వరితగతిన ముగించుకోవాలన్నారు. పనుల వద్ద సిబ్బంది కూలీలకు మౌలిక వసతులు కల్పించాలన్నారు. కొలతల ప్రకారం పనులు చేసి దినసరి కూలీ రూ. 307 లు పొందాలన్నారు. అనంతరం మస్టర్లను పరిశీలించారు. కార్యక్రమంలో మండల ఏ పి ఓ కుమారస్వామి, ఫిల్డ్ అసిస్టెండ్ తో పాటు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సీఎంకు కృతజ్ఞతలు తెలిపిన

# ఎమ్మెల్యే యశస్విని రెడ్డి

**రాయపర్తి, మే 30 ,ప్రజా జ్యోతి.**



పాలకుర్తి శాసనసభ నియోజకవర్గానికి ఇంటిగ్రేటెడ్ స్కూల్ మంజూరు చేసినందుల కు గాను సీఎం రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మరియు నియోజకవర్గ ఇంచార్జ్ ఝాన్సి రాజేందర్ రెడ్డి. పాలకుర్తి నియోజకవర్గ ప్రజల అభ్యున్నతికి పూనుకునే సంకల్పంతో, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డినేతృత్వంలోని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, పాలకుర్తి నియోజకవర్గానికి ఒక ఇంటిగ్రేటెడ్ మోడల్ స్కూల్ను మంజూరు చేయడం గర్వకారణంగా, ప్రగతికి నిదర్శనంగా నిలిచింది అన్నారు. ఈ సందర్భంగా, పాలకుర్తి శాసన సభ్యురాలు శ్రీమతి యశస్విని రెడ్డి గారు మరియు నియోజకవర్గ ఇంచార్జ్ శ్రీమతి ఝాన్సి రాజేందర్ రెడ్డి గారు, హైదరాబాద్లోని ముఖ్యమంత్రి క్యాంపు కార్యాలయంలో సీఎం గారిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారు, నియోజకవర్గ ప్రజల తరపున కృతజ్ఞతలు తెలియజేస్తూ, ఈ విద్యా సదుపాయం స్థానిక విద్యార్థులకు ఉత్తమ భవిష్యత్తును అందించడంలో కీలకపాత్ర పోషిస్తుందన్నారు. అదనంగా, వారు సీఎం కి ఈ నిర్ణయం ద్వారా పాలకుర్తి ప్రాంతానికి వచ్చే విద్యా ప్రగతిని వివరించి, త్వరలోనే నిర్మాణ కార్యక్రమాలు వేగవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. పాలకుర్తి నియోజకవర్గ ప్రజల సంక్షేమం కోసం ప్రభుత్వం తీసుకుంటున్న చర్యల పట్ల మద్దతు తెలిపిన ఎమ్మెల్యే కి మరియు ఇంచార్జ్ కి స్థానికులు అభినందనలు తెలియజేశారు.

# రైస్ మిల్లును తనిఖీ చేసిన కలెక్టర్



**నర్సంపేట, ప్రజాజ్యోతి**

నర్సంపేట డివిజన్ లోని ధాన్యం కొనుగోలు సెంటర్,రైస్ మిల్లులను కలెక్టర్ సందర్శించారు. ఆకస్మికసందర్శనలో భాగంగా నర్సంపేటలోని వినాయక రైస్ మిల్ చలపర్తి, హరి రైస్ మిల్ రాజుపేట , గోపికృష్ణ రైస్ మిల్లు ద్వారక లను సందర్శని మిల్లు సమర్థాన్ని తనిఖీ చేశారు. మిల్లుకు వచ్చిన ధాన్యం లోడ్ ను త్వరగా దించుకోవాలని మిల్లర్లకు సూచించారు. ఖానాపూర్ మండలంలోని రంగంపేట పిఎసిఎస్ ధాన్యం కొనుగోలు సెంటర్ సందర్శించడమైనది ఇందులో భాగంగా ధాన్యాన్ని ప్యాడి క్లీనర్ ద్వారా శుభ్రపరచి 17 లోపు మొయిచర్ వచ్చిన ధాన్యాన్ని మిల్లులకు త్వరగా తరలించే ప్రయత్నం చేయాలని వాతావరణ పరిస్థితుల ప్రభావం వలన రైతులు నష్టపోకుండా చూడాల్సిందిగా సెంటర్ ఇన్చార్జిలను ఆదేశించారు ఈ కార్యక్రమంలో అతనొక కలెక్టర్ జి సంధ్యారాణి, డి సి ఎస్ కిష్టయ్య, డిఎం సివిల్ సప్లై సంధ్యారాణి, డీఎంవో సురేఖ, మిల్లుల యజమాన్యం సంబంధిత అధికారులు రైతులు పాల్గొన్నారు.

# ఇంటిగ్రేటెడ్ స్కూల్ తో విద్యార్థులకు బంగారు భవిష్యత్తు

## యువజన కాంగ్రెస్ జిల్లా నాయకులు బిర్రు రాజు

**వర్ధన్నపేట, మే 30 (ప్రజా జ్యోతి):** వర్ధన్నపేట నియోజకవర్గానికి 200 వందల కోట్లతో ఇంటిగ్రేటెడ్ స్కూల్ మంజూరు చేయడానికి ఎమ్మెల్యే కే ఆర్ నాగరాజు కృషి చేశారని యువజన కాంగ్రెస్ జిల్లా నాయకులు బిర్రు రాజు అన్నారు. వర్ధన్నపేట మండలం కేంద్రంలోని విలేకరులతో మాట్లాడుతూ... వర్ధన్నపేట నియోజకవర్గానికి 200 కోట్లతో అత్యాధునిక సదుపాయాలతో కూడిన స్కూళ్లను కాంగ్రెస్ ప్రభుత్వం మంజూరు చేయడం గర్వకారణం అన్నారు.

గత ప్రభుత్వాలు నియోజకవర్గ అభివృద్ధి పట్ల విద్యారంగ అభివృద్ధి పట్ల పట్టించుకున్న పాపాన పోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఇంటర్నేషనల్ స్టాండర్స్ తో అత్యున్నత ప్రమాణాలతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ నిర్మాణానికి తెలంగాణ ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని తెలిపారు. పేద, బలహీన వర్గాల విద్యార్థులకు అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన ఉన్నతమైన నాణ్యమైన విద్యను అందించాలని ఆలోచన చేసిన రాష్ట్ర ప్రభుత్వం అందుకు శాసనసభ నియోజకవర్గానికి యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది అందులో భాగంగానే రాష్ట్రంలో 58 నియోజకవర్గాలలో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూలు మంజూరు కాగా అందులో భాగంగానే వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు ప్రత్యేక చొరవతో వర్ధన్నపేట నియోజకవర్గం 200 కోట్లతో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ మంజూరు కావడం జరిగిందని తెలిపారు.

వర్ధన్నపేట నియోజకవర్గానికి 200 కోట్లతో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ మంజూరు చేసినందుకు సీఎం రేవంత్ రెడ్డికి అందుకు కృషి చేసిన ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు కి ప్రత్యేక ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలిపారు.

# ఇందిరమ్మ గృహాల లబ్ధిదారుల ఎంపికలో రహస్యం ఎందుకో..?

- లబ్ధిదారుల జాబితాను అధికారులను అడిగితే ఇవ్వమనడంలో ఆంతర్యం ఏమిటో..?
- ఇందిరమ్మ గృహాల లబ్ధిదారుల ఎంపికలో ఏమైనా అవకతవకలు ఉన్నాయా?
- కాంగ్రెస్ నాయకులతో ఇంద్రమ్మ కమిటీ ఎంపికలతోనే అర్హులకు అన్యాయం జరుగుతుందా?
- అధికారులు ఎవరికి జవాబు దారితనం..ప్రజలకా..? కాంగ్రెస్ పార్టీ నాయకులకా?
- బిజెపి పార్టీ మండల అధ్యక్షులు గుర్రపు నాగరాజుగౌడ్



**టేకుమట్ల మే 30 ప్రజాజ్యోతి న్యూస్**
జయశంకర్ భూపాలపల్లి జిల్లా టేకుమట్ల మండలం లో ఇందిరమ్మ గృహాల లబ్ధిదారుల ఎంపికను అధికారులు అత్యంత గోప్యంగా..రహస్యంగా ఉంచడానికి కారణాలు ఏమిటని,ప్రజలు ఇందిరమ్మ గృహాల లబ్ధిదారుల జాబితాను అడిగితే ఇవ్వమనడంలో ఆంతర్యం ఏమిటని నియోజకవర్గంలోని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఇందిరమ్మ గృహాల ఎంపికలో ఏమైనా అవకతవకలున్నాయా..? లేకుంటే ఇందిరమ్మ గృహాల లబ్ధిదారుల జాబితాను ప్రజలకు చూపించకుండా రహస్యంగా సర్వేలను చేపట్టి..అనర్హులకు ఇందిరమ్మ ఇండ్లను కేటాయించేందుకు ఇందిరమ్మ కమిటీ సభ్యులు కుట్రలు పన్ని..అర్హులైన లబ్ధిదారులకు అన్యాయం చేస్తున్నారా..?అనే అనుమానాలు ప్రజల్లో రేకెత్తుతున్నాయి.మండలకేంద్రంలో ఇందిరమ్మ గ్రామ కమిటీ సభ్యుల ఇష్టానుసారంగా ఇండ్ల కేటాయింపులు జరుగుతున్నాయని, దీంతో అనర్హులైన ఇందిరమ్మ గృహాల కమిటీ లబ్ధిదారుల జాబితాను బయట పెడితే ప్రజలు తిరగబడి మమ్మల్ని గ్రామాలలో తిరగనివ్వరని అధికారులు ఆందోళన చెందుతున్నట్లు తెలియ వచ్చింది. అయినప్పటికీ ప్రజల ఒత్తిడికి అధికారులు తలోగ్గి ఇందిరమ్మ గృహాల లబ్ధిదారుల జాబితాను బయటపెడితే అధికార పార్టీ నాయకులు దానివల్ల వచ్చే పరిణామాలకు బాధ్యులను చేస్తూ..సస్పెండ్ చేస్తారని అధికారులు భయపడుతున్నట్లు సమాచారం. అధికారులు ప్రజలకు జవాబుదారితనంగా ఉండాల్సింది పోయి..రాజకీయపరుల గుప్పిట్లో ఉంటే నిజమైన అర్హులైన లబ్ధిదారులకు ఎలా న్యాయం జరుగుతుందని మేధావులు ప్రశ్నిస్తున్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,ఉమ్మడి వరంగల్ జిల్లా ఇన్చార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిలు ప్రజా ప్రభుత్వంలో అర్హులైన లబ్ధిదారులందరికీ న్యాయం జరుగుతుందని, ఇందులో ఎలాంటి పైరవీలకు తావుండదని చెప్పిన మాటలు బూటకమని తేలాయని,ఇప్పటికైనా ఎంపికైన ఇందిరమ్మ లబ్ధిదారుల జాబితాను గ్రామ సభలు నిర్వహించి వారి పేర్లను ప్రకటించాలని, లేనియెడల కాంగ్రెస్ ప్రభుత్వంపై తిరుగుబాటు ఎగురవేసి,అర్హులైన లబ్ధిదారులతో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని బిజెపి టేకుమట్ల మండల అధ్యక్షుడు గుర్రపు నాగరాజ్ గౌడ్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు బట్టల మొగిలి,మండల ప్రధాన కార్యదర్శి బండారి సమ్మయ్య, మండల నాయకులు చిలుక మహేందర్, దానవేణి కుమార్, చిలుక ప్రణీత్,తదితరు బిజెపి కార్యకర్తలు పాల్గొన్నారు.

# కళ్యాణ లక్ష్మి,షాద్ ముబారక్,సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే




**బయ్యారం,మే 30. ప్రజా జ్యోతి**
మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండల కేంద్రంలో సొసైటీ కార్యాలయంలో ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య,బయ్యారం సొసైటీ చైర్మన్ మూల మధుకర్ రెడ్డి చేతుల మీదుగా కళ్యాణ లక్ష్మి, షాద్ ముబారక్ చెక్కులు, సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేశారు.అనంతరం ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎమ్మెల్యే మాట్లాడుతూ కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ వంటి కార్యక్రమాలను క్రమం తప్పకుండా అమలు చేస్తున్న తెలంగాణ ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు.కళ్యాణ లక్ష్మి, షాద్ ముబారక్ 45 చెక్కులు,సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు 61 మొత్తం 106 మంది లబ్ధిదారులకు 61 లక్షల 95 వేల 836 రూపాయల విలువ గల చెక్కులను పంపిణీ చేసినట్లు ఎమ్మెల్యే కోరం కనకయ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో సిహెచ్. తహశీల్దార్ నాగరాజు, ఎంపీడీవో విజయ లక్ష్మి,సొసైటీ డైరెక్టర్ తిరుమల ప్రభాకర్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్య ప్రవీణ్ నాయక్,చెరుకుపల్లి నరేందర్,జులకంటి సీతారాం రెడ్డి,కిషన్ నాయక్,సీఐ రవికుమార్,ఎస్ఐ తిరుపతి,తమ్మిశెట్టి వెంకటపతి,గుంజ వీరస్వామి,రాస మల్ల నాగేశ్వరరావు,పగడాల శ్రీనివాస్,ఎస్ కే బాబా,వీరబోయిన సంపత్,మండ నాగరాజు, పోతుగంటి సుమన్,బొమ్మ కంటి రాంబాబు,కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కంఠమహేశ్వర స్వామిని దర్శించుకున్న గుడి వంశీధర్ రెడ్డి



**లింగాల గణపురం, మే, 30 (ప్రజాజ్యోతి)**
మండలంలోని నేలపోగుల గ్రామంలో కంఠమహేశ్వర స్వామి మహోత్సవంలో లింగాల గణపురం మాజీ జెడ్పిటిసి కాంగ్రెస్ పార్టీ నాయకులు గుడి వంశీధర్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించి మాట్లాడుతూ కంఠమహేశ్వర స్వామి ఆశీస్సులతో ఆయురారోగ్యాలతో సిరి సంపదలతో ఉండాలని ప్రార్థిస్తున్నానని అన్నారు. కార్యక్రమంలో జనగామ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మండల పార్టీ అధ్యక్షులు కొల్లూరి శివకుమార్, జీడికల్ దేవస్థానం చైర్మన్ శ్రీ ఏలే మూర్తి, రాష్ట్ర నాయకులు కీసర దిలీప్ రెడ్డి , జిల్లా ఓబీసీ సెల్ అధ్యక్షులు లోకుట్ల ప్రవీణ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ నీలం మోహన్, గ్రామానికి చెందిన గ్రామ శాఖ అధ్యక్షులు గైని ప్రవీణ్ కుమార్ గౌడ్ మరియు మాజీ సర్పంచ్ దూసరి గణపతి, జిల్లా నాయకులు దామెర నాగరాజు, బత్తిని అశోక్ కుమార్ గౌడ్ గారు, శ్రీ కాటం కుమార స్వామి,శ్రీ బోట్ల భాస్కర్, తాటిపాముల రమేష్ ,ఋషిగంపల ఆంజనేయులు, పిట్టల రాజు,దేవరాయ రాజు, శ్రీహరి,గండి సుఖేష్, ప్యాట యాకయ్య తదితరులు ఉన్నారు

# పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థుల ఎన్రోల్మెంట్ పెంచుటకు సహకరించాలి

**రాయపర్తి ,మే 30 ,ప్రజా జ్యోతి**



రాయపర్తి మండల కేంద్రంలోని జడ్పిహెచ్ఎస్ రాయపర్తి పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లి తండ్రులు, ప్రజాప్రతినిధులు, యువజన సంఘాల ల తో పేరెంట్ టీచర్స్ మీటింగ్ శుక్రవారం ఏర్పాటు చేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమము లో పాఠశాల ఎండో మెంట్ పెంచుట గురించి చర్చించ నైనది.మరియు ఎం పీ పీ ఎస్ రాయపర్తి పాఠశాల ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయులను ఎన్రోల్మెంట్ యందు సహకరించవలసింది గా కోరడమైనది.ఈ కార్యక్రమము లో పాఠశాల సీనియర్ ఉపాధ్యాయులు జి .సునిత, ఎస్వీబీ శర్మ, ప్రవీణ్ రెడ్డి రోజారాణి,రాధ, సురేందర్,నర్సింహులు, స్వామి, సంధ్య,యోగశ్రీ,ఉమాదేవి, శోభా,విజయం, సి ఆర్ పి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఎరువు విత్తనాల దుకాణాల ఆకస్మిక తనికి

**లింగాల గణపురం, మే, 30 (ప్రజాజ్యోతి)**



మండలంలోని పలు ఎరువుల, విత్తనాల దుకాణాల ను స్టేషన్ ఘనపూర్ ఏసిపి భీమ్ శర్మ, సిఐ శ్రీనివాస్ రెడ్డి ఎస్సై శ్రవణ్ మరియు మండల వ్యవసాయ అధికారి వెంకటేశ్వర్లు ల తో కలిసి ఆకస్మికత్వానికి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విత్తనాల కొనుగోలులో రైతులు మరియు దుకాణదారులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి అవగాహన కల్పించారు. విత్తనాలు కొనుగోలు చేసిన తర్వాత రసీదును , విత్తన సంచిని పంట కలం పూర్తయ్యే వరకు రైతులు భద్రపరచుకోవాలని సూచించారు. గ్రామాల్లో ఎవరైనా అనుమతి లేకుండా విత్తనాలు అమ్ముతున్నట్లు గమనిస్తే, ఎట్టి పరిస్థితులను అటువంటి వారి వద్ద విత్తనాలు కొనుగోలు చేయరాదని వెంటనే వ్యవసాయ శాఖ లేదా పోలీసు వారికి సమాచారం అందించాలని ప్రతి ఒక్క డీలరు విత్తన నియంత్రణ చట్టం, 1983 ప్రకారం బిల్ బుక్, స్టాక్ రిజిస్టర్ ఏర్పరచుకోవాలని తెలిపారు.

## చిల్లర రాజకీయాలు మానుకోవాలని హెచ్చరించిన
# మాజీ జెడ్పిటిసి గుడి వంశీధర్ రెడ్డి

### స్టేషన్ కు అభివృద్ధి మాస్టారు కడియం శ్రీహరి



**లింగాల గణపురం, మే, 30 (ప్రజాజ్యోతి)**
మండల కేంద్రంలోని గౌడ సంఘ భవనంలో మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మీడియా సమావేశం నియోజకవర్గం అభివృద్ధి ప్రధాత ఎమ్మెల్యే కడియం శ్రీహరి అని తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 18 నెలలలోనే మండల అభివృద్ధికి 15 కోట్లు స్పెషల్ డెవలప్మెంట్ ఫండ్ 70 లక్షల నిధులు సిసి రోడ్డు పనులు ఎన్ఆర్ఈజీఎస్ ఒక కోటి 18,50,000 రూపాయలు చీటూరు ఎస్సీ కమిటీ హాల్ 10 లక్షలు వనపర్తి గ్రామపంచాయతీ భవనం 20 లక్షలు జనగామ నుండి జీడికల్ రోడ్డు 8 కోట్లు మంజూరు చేశారు స్పెషల్ గా మండలంలోని అన్ని గ్రామాల కు రెండు కోట్ల 70 లక్షలు పనులకు టెండర్లకు పిలిచారని అశ్వరావు పల్లి కాల్వ ద్వారా మండలంలోని నాగారం గ్రామం నుండి జీడికల్ చెరువు వరకు గోదావరి జలాలు అందజేశారు. మండలానికి 400 ఇందిరమ్మ ఇండ్లు తెచ్చిన ఘనత ఎమ్మెల్యే కడియం శ్రీహరి అని జనగామ నుండి జీడికల్ వరకు 8కోట్లతో రోడ్డు పనులు చేపించడం జరిగింది జూన్ 2వ తేదీన రాజీవ్ యువ వికాసం పథకం ఎమ్మెల్యే కడియం శ్రీహరి నియోజకవర్గం కేంద్రంలో ప్రారంభిస్తారని లింగాల గణపురం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జనగామ వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ కొల్లూరి శివకుమార్ అన్నారు. ముఖ్యఅతిథిగా హాజరైన లింగాల గణపురం మండల మాజీ జడ్పీటీసీ గుడి వంశీధర్ రెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గం, మండలం లో కొందరు చిల్లర నాయకులు పని కట్టుకుని ఎమ్మెల్యే కడియం శ్రీహరి పై మా లాంటి నాయకుల పై అసత్య ప్రచారాలు చేస్తూ కాలం వెళ్ళబుచుతున్నారు అని దమ్మంటే రాజకీయం గా ఎదగాలి అనుకుంటే నా పై నేరుగా పోటీకి రావాలి అసత్య ప్రచారాలు చేస్తే ఖబద్దార్ అని హెచ్చరించారు. ఈ కార్యక్రమం లో రాష్ట్ర, జిల్లా మండల నాయకులు,సమన్వయ కమిటీ సభ్యులు చైర్మన్లు, దేవస్థాన కమిటీ చైర్మన్,డైరెక్టర్లు, గ్రామశాఖ అధ్యక్షులు,మాజీ ప్రజాప్రతినిధులు,అనుబంధ సంఘాల అధ్యక్షులు,యువజన కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# వంద రోజుల ప్రణాళికను పక్కాగా అమలు చేయాలి

### - నగర మేయర్ గుండు సుధారాణి

**వరంగల్ సిటీ, మే30 (ప్రజాజ్యోతి):**
ప్రభుత్వ ఆదేశానుసారం బల్దియా ద్వారా రూపొందించిన వంద రోజుల కార్యాచరణ ప్రణాళికను పక్కాగా అమలు చేయాలని నగర మేయర్ గుండు సుధారాణి అన్నారు. బుధవారం బల్దియాలోని మేయర్ ఛాంబర్ లో వందరోజుల ప్రణాళిక అమలు చేయు తీరుపై మేయర్ అధికారులతో సమీక్షించి సమర్థవంతంగా అమలు పరచుటకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ జూన్ 2వ తేదీ నుండి సెప్టెంబర్ 9వ తేదీ వరకు బల్దియా ద్వారా 100 రోజులపాటు చేపట్టే కార్యక్రమాల గురించి వివరిస్తూ బల్దియా వ్యాప్తంగా పచ్చదనం పరిఢవిల్లేలా పెద్ద ఎత్తున మొక్కలు నాటాలని, వర్షాకాలంలో నగరం ముంపు నివారణ చర్యలు భాగంగా గ్రేటర్ వరంగల్ లోని 36 ప్రధాన నాలాల్లో 121 లక్షల రూపాయల వ్యయంతో కొనసాగుతున్న పూడికతీత పనులను పూర్తి చేయాలని అన్నారు. ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల ప్రచారం నిమిత్తం గోడలపై రాతలను మ్యూరల్ పెయింటింగ్ లను వెయ్యడం ప్రదేశాలు గుర్తించాలని, వరద నీరు సాఫీగా వెళ్లేలా చర్యల్లో భాగంగా నాలాలలో ఉన్న బ్లాకే జ్ ప్రాంతాలను గుర్తించి మెష్ లు ఏర్పాట్లు చేయాలని సూచించారు. కార్పొరేషన్ పరిధిలో రెండు జంక్షన్ లను అభివృద్ధి సుందరీకరణ చేయాలని, హనుమకొండ లోని బాలసముద్రం, వరంగల్ లో ఒక్కొక్కటి చొప్పున రెండు పార్కులను అభివృద్ధి చేయాలని, రహదారుల మరమ్మత్తులు ఏర్పడే గుంతలను ఎప్పటికప్పుడు



పూడ్చాలని, పట్టణ ప్రణాళిక విభాగం ద్వారా శిథిలావస్థలో ఉన్న గృహాలను గుర్తించి ఎలాంటి ప్రాణం నష్టం ప్రజలకు జరగకుండా చర్యలు తీసుకుంటూ, నోటీసులు జారీ చేసి శిథిలావస్థ నిర్మాణాలను తొలగించాలని, ఆరేళ్ల ద్వారా భువన్ సర్వే నిర్వహించాలని, డి ఆర్ ఎఫ్ సిబ్బంది తగినంత ఎక్విప్మెంట్, డి వాటరింగ్ పంప్స్, బోట్ లతో సిద్ధంగా ఉండాలని, పారిశుద్ధ్యం ప్రణాళిక బద్ధంగా నిర్వహిస్తూ అంతర్గత మురుగు కాలువలను ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలన్నారు. అన్ని మంచినీటి వనరులను పరిశుభ్రం చేయాలని, జి డబ్ల్యుఎంపి లోని 125 ఈఎస్ఎల్ఆర్ లను, వాటర్ ట్రీట్మెంట్ క్రమం తప్పకుండా శుభ్రం చేయడంతో పాటు క్లోరినేషన్ లెవెల్స్ పరిశీలించాలన్నారు. ఈ సమావేశంలో అదనపు కమిషనర్ జోన, సి ఎం హెచ్ ఓ రాజిరెడ్డి, ఇన్చార్జి ఎస్ ఈ శ్రీనివాస్, ఇంచార్జ్ సిపి రవీందర్ రాడేకర్, ఉప కమిషనర్ ప్రసన్న రాణి, డిఎఫ్ఓ శంకర్ లింగం, డీఈలు, ఏఈలు తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన
## టిపిఎస్ ఎమ్మార్పీఎస్ నాయకులు

**ములుగు జిల్లా ప్రతినిధి (ప్రజా జ్యోతి):**
ములుగు జిల్లా పస్రా గాంధీ నగర్ కు చెందిన ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకుడు ఇరుగు పైడి మాదిగ పెద్ద కుమారుడి వివాహం భూపాలపల్లి జిల్లా చెల్పూర్ లో జరిగింది.వారి వివాహానికి టిపిఎస్ ఎమ్మార్పీఎస్ నాయకులు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి బుర్రి సతీష్ మాదిగ, ఎమ్మార్పీఎస్ ములుగు జిల్లా అధ్యక్షుడు మడిపెల్లి శ్యాం మాదిగ,తెలంగాణ ప్రజాసేన వ్యవస్థాపకుడు బొమ్మకంటి రమేష్ వర్మ, ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు మరాఠి రవీందర్,ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు కోతి కార్తీక్,ఎంఎస్పీ మండల అధ్యక్షుడు దూదపాక రాజు, విక్రమ్,కిరణ్ తదితరులు పాల్గొన్నారు.



## చిన్నారిని ఆశీర్వదించిన చందుపట్ల సత్యపాల్ రెడ్డి

**టేకుమట్ల మే 30 ప్రజాజ్యోతి న్యూస్**
టేకుమట్ల మండలంలోని అంకుషాపూర్ గ్రామ బిజెపి బూత్ అధ్యక్షులు సాద లావణ్య సుదర్శన్ కూతురు మనస్విని సారీ ఫంక్షన్ కి హాజరై చిన్నారిని ఆశీర్వదించిన బీజేపీ తెలంగాణ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చందుపట్ల సత్యపాల్ రెడ్డి,జిల్లా అధ్యక్షులు ఏడునూతుల నిషిదర్ రెడ్డి. ఈ కార్యక్రమంలో మండల బిజెపి అధ్యక్షులు గుర్రపు నాగరాజుగౌడ్, నాయకులు బట్టల మొగిలి,సమ్మయ్య, వెంకటేష్, మహేందర్, రమేష్,హరీష్,ప్రణీత్ తదితరులు పాలుగోన్నారు.



## ఘనంగా మంత్రి శ్రీధర్ బాబు జన్మదిన వేడుకలు

### కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కోటగిరి సతీష్ గౌడ్



**టేకుమట్ల మే 30 ప్రజాజ్యోతి న్యూస్**
56వ జన్మ దినోత్సవ వేడుకలు శుక్రవారం మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షులు కోటగిరి సతీష్ గౌడ్ ఆధ్వర్యంలోఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సతీష్ గౌడ్ మాట్లాడుతూ మృదుస్వభావి కక్ష సాధింపు రాజకీయాలు చేయకుండా ప్రజాసేవే లక్ష్యంగా కొన్ని దశాబ్దాలుగా ప్రజాసేవ చేస్తున్న దుదిల్ల కుటుంబం మంత్రి శ్రీధర్ బాబు భవిష్యత్తులో తన సేవలను మరింత విస్తరింప చేస్తూ రాజకీయంగా ఉన్నత పదవులు పొందాలని ఆకాంక్షిస్తూ మనస్ఫూర్తిగా జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా,మండల నాయకులు యువజన కాంగ్రెస్ జిల్లా మండల నాయకులు,గ్రామశాఖ అధ్యక్షులు,సోషల్ మీడియా కోఆర్డినేటర్,కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.ం

## గౌడ విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు..

**- భవిష్యత్తులో గౌడ విద్యార్థులకు ప్రతిభ అవార్డ్స్ తో పాటు నగదు ప్రోత్సహం కూడా ఉంటుంది**

**- సంగెం మండల గౌడ పరపతి సంఘం**

**సంగెం,మే30(ప్రజాజ్యోతి):**



విద్యలో ప్రతిభ కనబరిచిన గౌడ విద్యార్థులకు శుక్రవారం రోజున గౌడ పరపతి సంఘం ఆధ్వర్యం లో ప్రతిభా పురస్కారాలు అంద జేశారు. 10వ తరగతి, ఇంటర్మీడియట్ గౌడ జాతి విద్య కుసుమాలు అత్యధిక మార్కులు సాధించిన ఆగపాటి అభిరామ్ మార్కులు 990(సంగెం),దొమ్మటి రాహుల్,కత్తి రోహిత్,సమ్మెట సాయిష,పదో తరగతి విద్యార్థులు జక్కు విశ్వకేషన్,దొమ్మటి సిద్ధు,మెరుగు హర్షిత్,కోతి నిహారిక,నాలం రోహిత్,అత్యధిక మార్కులు సాధించిన గౌడ విద్యా కుసుమాలను షీల్డ్ అందజేసి శాలువతో సన్మానించి వారి తల్లిదండ్రులను ఘనంగా సత్కరించారు.గౌడ జాతి అభ్యున్నతికై తల్లిదండ్రులు తమ పిల్లలకు మంచి చదువు,సంస్కారం నేర్పించి సమాజానికి మంచి పౌరులుగా తయారు చేసి,పేరు ప్రఖ్యాతలను తీసుకురావాలని విశ్రాంత ఉపాధ్యాయుడు గునిగంటి సాంబయ్య గౌడ్ అన్నారు.గోపా జిల్లా ఉపాధ్యక్షులు సీనియర్ జర్నలిస్ట్ గుల్లపల్లి ఉమెందర్ గౌడ్ మాట్లాడుతూ..విద్యతోనే బంగారు భవిష్యత్తుకు పునాదులు వేసుకొని భవిష్యత్తును తీర్చిదిద్దుకునే అవకాశం మీ చేతుల్లోనే ఉందని ఇందుకు కేవలం విద్య ద్వారానే సమాజంలో గౌరవాన్ని,తెచ్చిపెడుతుందని అన్నారు.భవిష్యత్తులో మండల గౌడ విద్యార్థులకు ప్రతిభ అవార్డ్స్ తో పాటు నగదు ప్రోత్సహం కూడా ఉంటుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ కక్కెర్ల శరత్ బాబు,ఆగపాటి రాజు,పులి రాజశేఖర్,కోడూరి వెంకట్,గోడిశాల జీవన్ గౌడ్,చెరుకు యాదగిరి,కత్తి రమేష్,మచ్చ వెంకన్న,గుల్లపల్లి శ్రీనివాస్,కోతి సతీష్,తదిరులు పాల్గొన్నారు

# సామాజిక తెలంగాణ నిర్మాణమే ప్రజా ప్రభుత్వం లక్ష్యం

## కొడకండ్ల మండలానికి ఇంటిగ్రేటెడ్ స్కూల్ మంజూరు పట్ల హర్షం



**జనగామ (కొడకండ్ల) మే 30 (ప్రజాజ్యోతి) :** పాలకుర్తి నియోజకవర్గంలోని కొడకండ్ల మండలానికి తెలంగాణ ప్రభుత్వం యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ మంజూరు చేసిన సందర్భంగా ఎన్ఎస్ యుఐ నాయకులు, కాంగ్రెస్ పార్టీవారితో పాటు మండల ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా శుక్రవారం పలువురు నాయకులు మాట్లాడుతూ, ఈ నిర్ణయం ద్వారా మండల విద్యారంగ అభివృద్ధికి కొత్త దారులు తెరుచుకుంటాయని అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా ఎన్ఎస్ యుఐ పాలకుర్తి నియోజకవర్గ అధ్యక్షుడు దేశగాని హరగోపాల్ గౌడ్ మాట్లాడుతూ, గత ప్రభుత్వాలు కొడకండ్లను రాజకీయ ప్రయోజనాల కోసం మాత్రమే ఉపయోగించాయి. కానీ నేడు ఝాన్సీ యశస్విని రెడ్డి లు అభివృద్ధికి నాంది పలికారని అన్నారు. ఈ స్కూల్ మంజూరు వారు చేసిన గొప్ప పని అని. ప్రజల అవసరాలకు స్పందించిన ప్రజాప్రభుత్వం నిజమైన అర్థాన్ని నిరూపిస్తోందని అన్నారు. కొడకండ్ల మండల సీనియర్ నాయకులు కీసర సునీల్ రెడ్డి మాట్లాడుతూ, ఈ స్కూల్ వల్ల మండలంలోని విద్యార్థులకు నాణ్యమైన విద్య అందుబాటులోకి రానుందని. ఇది విద్యా రంగంలో ఒక మైలురాయి అని పేర్కొన్నారు. ధర్మారపు బిక్షపతి మాట్లాడుతూ, మునుపటి పాలకులు ఈ ప్రాంతాన్ని ఓటు బ్యాంకుగా మాత్రమే చూశారు. కానీ ఇప్పుడు అభివృద్ధికి పట్టం కడుతున్న నాయకత్వం దర్శనమిస్తోందని తెలిపారు. ఎన్ఎస్ యుఐ నాయకుడు గిరగాని కార్తీక్ గౌడ్ మాట్లాడుతూ, ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీ విద్యార్థులకు సమానవకాశాలు కల్పించేందుకు ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు ప్రశంసనీయం. సమగ్ర అభివృద్ధికి ఇది పెద్ద బలంగా నిలవనుంది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ యుఐ, యువజన కాంగ్రెస్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ధర్మారపు బిక్షపతి, కీసర సునీల్ రెడ్డి, భూక్య వీర్య నాయక్, ఐత రాజు, గుగులోతు నరసింహనాయక్, పొడిశెట్టి వెంకన్న, సోమవారపు శ్రీకాంత్, గుగులోతు సతీష్, కునుసోతు యాకన్న, ననుబాల ప్రశాంత్ యాదవ్, ఇస్లావత్ సురేష్, పవన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ప్రైవేటు పాఠశాల వద్దు ప్రభుత్వ పాఠశాల ముద్దు



**చెన్నారావుపేట మే 30( ప్రజాజ్యోతి)**

ప్రభుత్వ పాఠశాలలో అడ్మిషన్లను పెంచాలని ప్రభుత్వ ఆదేశాల అనుగుణంగా ఎంపీ యుపిఎస్ బోజేర్వు ప్రధానోపాధ్యాయులు రవీందర్ వారి యొక్క ఉపాధ్యాయ బృందం అడ్మిషన్లను ఆహ్వానిస్తూ పాఠశాల ప్రత్యేకతలను వివరిస్తూ గ్రామం లో ఇంటింటికి తిరుగుతూ ముఖ్యంగా ప్రభుత్వ పాఠశాలలో విద్యను బోధించే ఉపాధ్యాయులు ఎంఏ, పి హెచ్ డి, బిఈడి వంటి చదువులు చదివిన మరియు ప్రత్యేక శిక్షణ పొందిన ఉపాధ్యాయులచే విద్య బోధించబడును మండల స్థాయి అధికారుల పర్యవేక్షణ మరియు ప్రభుత్వం తరపున ఉచిత పుస్తకాలు మరియు దాతల సహాయంతో నోటు బుక్స్ మరియు స్కూల్ యూనిఫామ్ బ్యాగు వంటివి ఉచితంగా ఇవ్వబడును మరియు పుష్టికరమైన మధ్యాహ్న భోజనం ప్రభుత్వం ఉచితంగా కల్పిస్తుంది, సొంత గ్రామంలోని పిల్లలు చదువుకున్నట్లయితే ప్రయాణ సమయము మరియు ఎటువంటి ప్రమాదాలు జరగకుండా చదువుకోగలరు, మరియు విద్యార్థుల తల్లిదండ్రులతో విద్యా ఉద్యోగ కమిటీ పర్యవేక్షణలో ప్రతి నెల గ్రామ నాయకులు ఆధ్వర్యంలో విద్యా కమిటీ మీటింగ్ నిర్వహించబడును, విద్యార్థులకు ఎటువంటి ఒత్తిడి లేకుండా మనసుకు అర్థమయ్యే విధంగా తెలుగు మీడియం మరియు ఇంగ్లీష్ మీడియం లో విద్య బోధించబడును, అని వివరిస్తూ తల్లిదండ్రులకు తెలియజేశారు. దయచేసి గ్రామస్తులు అందరూ పాఠశాలలో విద్యార్థులందరినీ ప్రభుత్వ పాఠశాలలో చేర్పించి డబ్బును ఆదా చేసుకోవాలని ప్రభుత్వ పాఠశాలను కాపాడుకోవాలని ప్రధానోపాధ్యాయులు రవీందర్ కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ కుసుమ సతీష్ పేరెంట్స్ కమిటీ సభ్యులు నూకల కృష్ణ యాదవ్ పాఠశాల ఉపాధ్యాయులు రాజు, పరమేశ్వర్, రమేశ్ మరియు గ్రామస్తులు పాల్గొన్నారు

# సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

## ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి



**హనుమకొండ జిల్లా ప్రతినిధి:పరకాల, మే 30, ప్రజా జ్యోతి.** హనుమకొండ భవాని నగర్ లోని తన నివాసంలో పరకాల నియోజకవర్గం లోని అన్ని మండలాలు, డివిజన్ల సోషల్ మీడియా కోఆర్డినేటర్ లకు ఐడి కార్డ్,ఇన్సూరెన్స్ కాపీ, డైరీ లను టిపిసిసి ఉపాధ్యక్షులు దొమ్మటి సాంబయ్య తో కలిసి పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అధికారంలోకి రావడానికి సోషల్ మీడియా వారియర్స్ పాత్ర ప్రత్యేకమైనదని అన్నారు.అలాగే ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లి ప్రచారం చేయాలన్నారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ విధానాలను ఎప్పటికప్పుడు ప్రజలకు వివరిస్తునే ప్రతిపక్ష ఆరోపణలను తిప్పికొట్టడంలో వేగంగా సమయోచితంగా స్పందించాలన్నారు. కాంగ్రెస్ పార్టీ, ప్రభుత్వానికి వారధిగా పనిచేయాలని, ప్రత్యర్థి పార్టీల విమర్శలను ఎప్పటికప్పుడు తిప్పికొడుతునే మన పార్టీ విధానాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని కోరారు.మీరంతా కలిసికట్టుగా పని చేస్తున్నందునే కాంగ్రెస్ పార్టీ ప్రచార కార్యక్రమాలు, ప్రభుత్వ కార్యక్రమాలు ప్రజల్లోకి వెళు తున్నాయన్నారు. కష్టపడి పనిచేస్తున్న కార్యకర్తలకు తగిన గుర్తింపు లభిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో వరంగల్ పార్లమెంట్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ నేహాల్, పరకాల నియోజకవర్గ కోఆర్డినేటర్ జీవన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు

# 'మెడికవర్' లో విజయవంతంగా రిబ్ ఫిక్సేషన్ శస్త్రచికిత్స

**వరంగల్ సిటీ, మే30(ప్రజాజ్యోతి):**

రోడ్డు ప్రమాదానికి గురై ఛాతీ భాగానికి బలమైన దెబ్బలు తాకి పక్కటెముకలు విరిగిన రోగికి ఓపెన్ రేడక్షన్ అండ్ ఇంటర్నల్ ఫిక్సేషన్ పద్ధతిలో తొలిసారిగా మెడికవర్ ఆసుపత్రిలో విజయవంతంగా శస్త్ర చికిత్స చేశారు. లింగమూర్తి అనే వ్యక్తికి ఇటీవల రోడ్డు ప్రమాదం జరిగి ఎడమవైపు పలు పక్కటెముకలు విరిగి తమ స్థానాలను కోల్పోవడం (మల్టిపుల్ డిస్ప్లేస్డ్ రిబ్ ఫ్రాక్చర్స్) వల్ల రోగి శ్వాస సంబంధిత సమస్యలు ఎదుర్కొంటూ ఆక్సిజన్ తో ఆధారపడుతున్నాడు. ఈ పరిస్థితిలో వరంగల్ నగరంలోని మెడికవర్ హాస్పిటల్ కన్సల్టెంట్ కార్డియోథోరాసిక్ వాస్కులర్ సర్జన్ డా. అల్లాడి సృజన్ మరియు అనస్థీషియా డా. వాసు నేతృత్వంలో వైద్య బృందం అత్యాధునిక "ఓ ఆర్ ఐ ఎఫ్ రిబ్ ఫిక్సేషన్" శస్త్రచికిత్సను విజయవంతంగా నిర్వహించింది. ఈ తరహా శస్త్ర చికిత్స వరంగల్ నగరంలో తొలిసారిగా చేశారు. ఈ ప్రక్రియ ద్వారా విరిగిన రిబ్స్(పక్కటెముకలు)ను స్థిరపరిచి, రోగిని ఆక్సిజన్ అవసరం నుంచి బయటపడేలా చేశారు. ఈ విధానం వల్ల రోగులు వేగంగా కోలుకుని, తక్కువ సమయంలోనే తమ సాధారణ జీవన విధానానికి వచ్చి తమ పనులు కూడా చేసుకునే పరిస్థితికి వస్తారని వైద్యులు పేర్కొన్నారు.

# అడిషనల్ డీసీపీగా బాధ్యతలు చేపట్టిన రాయల ప్రభాకర్ రావు

**వరంగల్ సిటీ, మే30 (ప్రజాజ్యోతి):**



వరంగల్ పోలీస్ కమిషనరేట్ లా అండ్ ఆర్డర్ మరియు ట్రాఫిక్ విభాగం అదనపు డీసీపీగా రాయల ప్రభాకర్ రావు శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. అనంతరం వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ ను మర్యాద పూర్వకంగా కలుసుకొని మొక్కను అందజేశారు. ఆసిఫాబాద్ జిల్లా అడిషనల్ ఎస్పీ పనిచేస్తూ ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు బదిలీపై వచ్చిన ప్రభాకర్ రావు గతంలో వరంగల్ పోలీస్ కమిషనరేట్ ఏసీపీ గా పనిచేయడంతో పాటు ఉమ్మడి వరంగల్ జిల్లా లో వివిధ హోదాల్లో సమర్థవంతంగా పనిచేశారు.

# మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు జన్మదిన వేడుకలు

**యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహణ..!**

**మంత్రికి శుభాకాంక్షలు తెలిపిన అధ్యక్షులు దూడ శ్రీకాంత్**



**కమలాపూర్ మే 30 ప్రజా జ్యోతి న్యూస్**

తెలంగాణ పరిశ్రమల, వాణిజ్య, ఐటి, ఎలక్ట్రానిక్స్, కమ్యూనికేషన్స్, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు జన్మదిన వేడుకలను పురస్కరించుకొని హన్మకొండ జిల్లా కమలాపూర్ మండల కేంద్రంలో శుక్రవారం యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు దూడ శ్రీకాంత్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అనంతరం కేక్ కట్ చేసి సంబరాలు జరిపారు. దూడ శ్రీకాంత్ మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర ప్రజల కోసం నిత్యం ప్రజా సేవలో నిమగ్నమై రాష్ట్ర అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తున్న దుద్దిళ్ల శ్రీధర్ బాబుకు ప్రత్యేక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించేందుకు సీఎం రేవంత్ రెడ్డికి కుడి భుజమై ముందుకు సాగుతున్న తరుణంలో మరెన్నో పదవులు అధిరోహించాలని మనస్ఫూర్తిగా కోరుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ తవటం ఝాన్సీ రాణి రవీందర్,గుండపు చరణ్ పటేల్,పొడేటి బిక్షపతి, మాట్ల రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

# షీ టీమ్స్ ఆధ్వర్యంలో డ్రగ్స్ సైబర్ నేరాల పై అవగాహన




**మహబూబాబాద్ ప్రతినిధి మే 30 (ప్రజా జ్యోతి)**
మహబూబాబాద్ టౌన్ పరిధి లో జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ ఆదేశాల మేరకు మహబూబాబాద్ పట్టణ షీ టీం మహిళా ఎస్సై సునంద మరియు సైబర్ క్రైమ్ ఎస్సై కరుణాకర్ సంయుక్తంగా ఏకశిల ఏంజెల్స్ స్కూల్ మహబూబాబాద్ నందు నిర్వహించుచున్నటువంటి గవర్నమెంట్ టీచర్ ట్రైనింగ్ ప్రోగ్రాం లో భాగంగా ఉపాధ్యాయుని ఉపాధ్యాయులకు షీ టీమ్స్, డ్రగ్స్, సైబర్ నేరాలు, పోక్సో చట్టాలపై అవగాహన కార్యక్రమ%శీ% నిర్వహించారు. ఈ అవగాహన కార్యక్రమం ఎస్ఐ సునంద మాట్లాడుతూ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ అధ్వర్యంలో షీ టీమ్స్, డ్రగ్స్,సైబర్ నేరాలపై పటిష్టంగా పనిచేస్తున్నామని తెలిపారు. ప్రతి స్కూల్ కాలేజీలలో చదువుకునే విద్యార్థులు ఇంటర్నెట్ ను సద్వినియోగం చేసుకోవాలి, సైబర్ మోసగాళ్ళ వల్ల మోసాలకు గురి కావద్దు, బ్యాంక్ ఖాతా, ఏటీఎం కార్డ్ వివరాలు ఓటిపి వివరాలు ఇతరులకు తెలపవద్దు, ఇతరులు ఆశ చూపితే వాటికి ఆకర్షితులు కావొద్దు. మెసేజ్ లలో వచ్చే బ్లూ లింక్ అనుసరించి వ్యక్తిగత వివరాలు నమోదు చేయవద్దు అని కోరినారు. సైబర్ మోసాలపై 1930 టోల్ ఫ్రీ నంబర్ కు పిర్యాదు చేయాలని అన్నారు. అలాగే వేధింపులపై 100 కు సమాచారం ఇవ్వాలని తెలిపినారు. షీ టీం ను సంప్రదించడానికి క్యూ ఆర్ కోడ్ విధానాన్ని సామాజిక మాధ్యమాల అయినటువంటి ఫేస్బుక్ ట్విట్టర్ ఇంస్టాగ్రామ్ లను ఉపయోగించుకోవాలని అలాగే సోషల్ మీడియా లో కూడా షీ టీం ను సంప్రదించవచ్చని తెలియచేయడం జరిగినది. మానవ అక్రమ వివాహ రవాణా, ఉమెన్ సేఫ్టీ అండ్ సెక్యూరిటీ క్యూఆర్ కోడ్ పిటిషన్ అవగాహన కార్యక్రమంలో భాగంగా అమ్మాయిలు వివిధ గ్రామాల నుండి వస్తుంటారు. ఎవరిని గుడ్డిగా నమ్మొద్దని, తమ వ్యక్తిగత విషయాలను, వ్యక్తిగత ఫోటోలని సోషల్ మీడియాలో గాని, ఇతరులకు గాని షేర్ చేయొద్దని అట్టి ఫోటోలను అడ్డుపెట్టుకొని బ్లాక్ మెయిల్ చేసే అవకాశం ఉంటుంది, కావున తగు జాగ్రత్తలు తీసుకోవాలని, ఒకవేళ ఎవరైనా అలా బ్లాక్మెయిల్ చేసినట్లయితే పరువు పోతుందని భయపడకుండా షీ టీమ్ ని సంప్రదించాలని షీ టీం కి కంప్లైంట్ చేసినట్లయితే కంప్లైంట్ యొక్క వివరాలు గొప్యం గా ఉంచబడతాయని, బాధితురాలు షీ టీమ్ ఆఫీస్ కి రాలేని పక్షంలో షీ టీం సభ్యులే వారి దగ్గరికి వెళ్తారని కావున ఎలాంటి భయం లేకుండా కంప్లైంట్ చేయాలని, షీ టీమ్ వాట్స్ అప్ నంబర్స్ 8712656935 కి తెలియచేసిన చో తగిన చర్య తీసుకుంటామని చెప్పడం జరిగింది. వ్యక్తిగత సమాచారం, బ్యాంకు వివరాలు, ఏటీఎం పిన్ నెంబర్లు, సోషల్ మీడియాలో బహిర్గతం చేయొద్దన్నారు. వ్యక్తిగత ఫోటోలను డి పి లుగా పెట్టుకోవద్దని చెప్పారు మొబైల్ యాప్ లలో వచ్చేటువంటి అనవసరమైన బ్లూ లింకులను క్లిక్ చెయ్యొద్దు అని తెలిపారు. యువత మరియు విద్యార్థులు చెడు వ్యసనాల బారిన పడకుండా చూడాల్సిన బాధ్యతను ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు తీసుకోవాలని సూచించారు. డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాన్ని నడపవద్దు ట్రాఫిక్ రూల్స్ ను అతిక్రమించొద్దు అని అన్నారు. యువత లోన్ యాప్ లకు దూరంగా ఉండాలన్నారు. పుట్టిన తేదీలను,ఫోన్ నెంబర్లను పాస్వర్డ్ గా పెట్టుకోవద్దు అని సూచించారు. సామాజిక మాధ్యమాలకు రక్షణగా బలమైన పాస్వర్డు పెట్టుకోవాలని అన్నారు. టి సేవ్ యాప్ గురించి మరియు దాని యొక్క పనితీరు గురించి దాన్ని ఒంటరిగా ప్రయాణించే మహిళలు లేదా విద్యార్థినీ విద్యార్థులు ఏ విధంగా సద్వినియోగం చేసుకోవాలి వివరించారు ఫోక్సో చట్టం గురించి మరియు మానవ అక్రమ రవాణా గురించి బాల్యవివాహాలు గురించి రోడ్డు భద్రతా నియమాల గురించి ఉపాధ్యాయిని ఉపాధ్యాయులకు అవగాహన కల్పించారు.

# రాష్ట్రాభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తున్నాం

**- రాష్ట్ర అటవీ దేవాదాయ పర్యావరణ శాఖ మాత్యులు కొండ సురేఖ**

**- గ్రేటర్ వరంగల్ 19, 41 డివిజన్ లలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు**



**వరంగల్ సిటీ,మే30(ప్రజాజ్యోతి):**
రాష్ట్ర అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తున్నామని రాష్ట్ర అటవీ దేవాదాయ పర్యావరణ శాఖ మంత్రి కొండ సురేఖ ఉద్ఘటించారు. శుక్రవారం వరంగల్ తూర్పు నియోజక వర్గ పరిధిలోని 19వ డివిజన్ వివేకానంద కాలనీలో 15వ ఆర్థిక సంఘం నిధులు రూ.50 లక్షల అంచనా వ్యయంతో చేపట్టనున్న స్ట్రామ్ వాటర్ డ్రైన్ పనులతో పాటు 41వ డివిజన్ లో ఎస్డిఎఫ్ నిధులు రూ.34 లక్షల అంచనా వ్యయంతో చేపట్టనున్న అభివృద్ధి పనులకు మంత్రి శంకుస్థాపన నిర్వహించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ శంకుస్థాపన నిర్వహించిన పనులతో పాటు ఇంకా శంకుస్థాపన నిర్వహించాల్సిన పనులు చాలా ఉన్నాయని తాము అధికారంలోకి వచ్చిన తర్వాతనే మళ్లీ కొత్త రోడ్లు వేయడం జరుగుతుందని అన్నారు. నియోజకవర్గంలో ఎక్కడ ఏ సమస్య ఉన్న మేయర్, జిల్లా కలెక్టర్, కమిషనర్ లు వెంటనే స్పందించి సహకారం అందిస్తున్నారని గతంలో ముఖ్యమంత్రి రూ.10 కోట్ల ఎస్ డి ఎఫ్ ఫండ్ అందించారని గుర్తు చేసిన మంత్రి మరో 5 కోట్ల రూపాయలు ఇస్తామని హామీ ఇచ్చారని అన్నారు. వచ్చే నిధులను అభివృద్ధి పనుల కోసం వినియోగిస్థామని వెల్ఫేర్ ఆక్టివిటీస్ లో భాగంగా మహిళలకు రైతులకు వేర్వేరుగా అనేక రకాల అవకాశాలను ప్రభుత్వం కల్పిస్తుందని యువత కోసం రాజీవ్ యువ వికాసం అనే కొత్త పథకాన్ని తీసుకురావడం జరిగిందని తెలిపారు. సన్న బియ్యం పథకాన్ని కూడా తీసుకురావడం జరిగిందని అభివృద్ధి విద్య వైద్యం సంక్షేమాలను దృష్టిలో ఉంచుకొని రాష్ట్ర ముఖ్యమంత్రి తెలంగాణను ముందుకు తీసుకు వెళ్లడానికి కృషి చేస్తున్నారని, ముఖ్యమంత్రితో పాటుగా క్యాబినెట్ మంత్రులుగా ఉన్న తాము స్థానికంగా ఉన్న నాయకులు, ప్రజాప్రతినిధులు కృషి చేస్తూ ప్రజలకు అనుకూలంగా పనులు జరిగే విధంగా సహకరిస్తున్నారని అన్నారు. జూన్ 6వ తేదీన ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించిన ప్రొసీడింగ్స్ కూడా రాబోతున్నాయని అనంతరం ఆ కార్యక్రమాన్ని నిర్విరామంగా కొనసాగించడం జరుగుతుందని ఇళ్ళు లేని నిరుపేదలకు ఇండ్లు ఇవ్వడానికి ఈ ప్రభుత్వం కృషి చేస్తుందని తెలంగాణ అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తున్నామని ఈ సందర్భంగా మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ గుండు సుధారాణి, జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, బల్దియా ఇన్చార్జ్ ఎస్ఇ శ్రీనివాస్, తాసిల్దార్లు ఇక్బాల్, బండి నాగేశ్వరరావు, కార్పొరేటర్లు గోశాల పద్మ, మాజీ కార్పొరేటర్లు, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# బడిబాట కార్యక్రమంలో అందరూ భాగస్వాములు కావాలి



**హసన్ పర్తి,మే-30(ప్రజాజ్యోతి):**
ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి అందరు కృషి చేయాలని మునిపల్లి ప్రాథమికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ప్రభాకర్ అన్నారు. శుక్రవారం హసన్ పర్తి మండలం మునిపల్లి గ్రామ ముస్లిం వాడలో బడిబాట కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు ప్రభాకర్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లోనే పిల్లలను చేర్పించి, వారి సర్వతోముఖాభివృద్ధికి ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాల్సిన ఆవశ్యకత ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు నద్దునూరి కిషన్, బత్తుల ఎల్లమ్మ, ఉపాధ్యాయులు, గ్రామస్తులు, యువకులు పాల్గొన్నారు.

# జీలుగుల గ్రామంలో బాలవికాస నీటి శుద్దీకరణ పథకం వార్షిక మహాసభ

**బాలవికాస కమిటీ నూతన అధ్యక్షులు గా ఏకగ్రీవంగా చల్ల మల్లారెడ్డి ఉపాధ్యక్షులుగా బండి రమేష్..**

**ఎల్కతుర్తి మే 30 (ప్రజా జ్యోతి)**



ఎల్కతుర్తి మండలం జిలుగుల గ్రామంలో శుక్రవారం రోజున బాలవికాస నీటి శుద్ధికరణ పథకం వార్షిక మహాసభను అధ్యక్షులు తౌటం నరేందర్ మాట్లాడుతూ. బాలవికాస మొదలు పెట్టిన కానుండి అంచలు అంచలుగా ఎదుగుతూ ఇప్పుడు ఆరు లక్షల నిలువకు తీసుకు వచ్చాము గ్రామ ప్రజల కొరకు వైకుంఠ రథం ఫ్రీజర్ బాలవికాస బిల్డింగు కొరకు మూడు లక్షల రూపాయలు ఇచ్చాము ఆంజనేయస్వామి గుడి నిర్మాణానికి లక్ష యాభై వేల రూపాయలు ఇవ్వడం జరిగింది ఇన్ని కార్యక్రమాలు గ్రామం కొరకు చేసుకున్నామని తెలిపారు. గ్రామస్తులు మాట్లాడుతూ ఉపాధి హామీ పథకంలో పని చేస్తున్న కూలీలకు పని వద్ద ఆరు వాటర్ క్యాన్లు ఏర్పాటు చేయాలని తెలిపారు వేరే గ్రామ ప్రజలకు వాటర్ కార్డు ఇచ్చి కార్డు ఉపయోగించరాదు అని ఒకవేళ ఎవరైనా ఇచ్చినచో వాళ్ల సభ్యత్వం రద్దు చేయాలని కోరారు. జంబో క్యాన్లు ఒక్క కార్డు మీద ఎక్కువ క్యాన్లు వచ్చే విధంగా ఏర్పాటు చేయాలని కోరారు. రెండు రూపాయలకు క్యాను ఏర్పాటు చేయాలని కోరారు. బాల వికాస వచ్చినటువంటి అధికారి మాట్లాడుతూ. ఎక్కడలేని విధంగా జిలుగుల గ్రామంలో బాలవికాస కమిటీ ఆధ్వర్యంలో చాలా అభివృద్ధి పనులు చేసుకున్నారు ఒక్కరూ 6 క్యాన్ల కన్నా ఎక్కువ తీసుకువెళ్తే ఎనక వచ్చే వారికి వాళ్లకు ఒక్క క్యాన్ వాటర్ కూడా దొరకదని అందుకు ఒక కార్డు పై మూడు క్యాన్లు మాత్రమే ఇవ్వడం జరుగుతుందని విద్యుత్తు ఖర్చులు పెరగడం వల్ల రెండు రూపాయలకు క్యాను ఇస్తే సంఘంలో ఒక్క రూపాయి కూడా మిగలదు కాబట్టి ఇవ్వడం జరగదని తెలిపారు. బాల వికాస ఫిల్టర్ వాటర్ ఎలాంటి కీళ్ల నొప్పులు రావు అని ఈ వాటర్ స్వీట్ గా ఉండవని ఈ టీడీఎస్ వాటర్ వల్ల ఎలాంటి హాని జరగదని తెలిపారు. ప్రవేట్ వాటర్ తీయగా ఉంటాయని టీడీఎస్ శాతం తక్కువ ఉన్న నీరు తాగితే అల్సర్ బారిన పడతారని కాబట్టి ప్రతి ఒక్కరూ బాలవికాస వాటర్ తాగాలని తెలిపారు. నూతన కమిటీ నియామకం బాలవికాస నూతన అధ్యక్షులుగా చల్ల మల్లారెడ్డి, ఉపాధ్యక్షులుగా, బండి రమేష్, కార్యదర్శి, బి ప్రభాకర్, సహాయ కార్యదర్శి, రామ్ రెడ్డి, కోశాధికారి, జాను రాజమ్మ, డైరెక్టర్లు, ఇరిగేసి మాధవరావు, కోడూరి రమేష్, రావుల తిరుపతి, దొంతు సాంబ రెడ్డి, ఆరెపల్లి సారయ్య, పాత కమిటీ సభ్యులు నూతన కమిటీ వారికి శుభాకాంక్షలు తెలియజేశారు మాకంటే ఎక్కువ పనిచేసి గ్రామ అభివృద్ధికి తోడ్పడాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలోని పలు మండల కేంద్రాల్లో పిఏసిఎస్,ఐకెపి సెంటర్లను

# పర్యవేక్షించిన అదనపు కలెక్టర్ కె వీరభద్ర చారి

**గత ఏడాది కంటే ఐదు రెట్లు అధికంగా ధాన్యం దిగుబడి అందుకు అనుగుణంగా జిల్లా యంత్రాంగం చర్యలు**

**చివరి దశలో ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియ**

**రైతులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదు**

**జిల్లా యంత్రాంగం ధాన్యం కొనుగోళ్ల, సేకరణ,రవాణా నిర్వహణపై నిమగ్నమై ఉంది.**

**అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కె.వీరబ్రహ్మచారి,**



**మహబూబాబాద్ ప్రతినిధి మే 30 (ప్రజా జ్యోతి)** శుక్రవారం అదనపు కలెక్టర్ (రెవెన్యూ)కె.వీరబ్రహ్మచారి, తొర్రూరు మండలం అమ్మాపురం, మాటేడు, దంతాలపల్లి మండలం కుమ్మరికుంట్ల, నర్సింహుల పేట మండల కేంద్రాలలో నడుస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు, ఈ సందర్భంగా ఆయన అమ్మాపురం ధాన్యం కొనుగోలు కేంద్రంలో ఉన్న ప్రస్తుత పరిస్థితులను క్షేత్రస్థాయిలో స్వయంగా పరిశీలించి కేంద్రాల నిర్వహకులు, రైతులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కేంద్రంలో కేవలం 200 మెట్రిక్ టన్నుల దాన్యం మాత్రమే కలదని, ఈ రోజుసాయంత్రంలోగా మిల్లులకు తరలించడం జరుగుతుందని తెలిపారు. మాటేడు ధాన్యం కొనుగోలు కేంద్రంలో ట్రాక్టర్స్ ద్వారా రోడ్డుపైకి దానియాన్ని తరలించి లారీలలో లోడ్ చేయడం జరుగుతుందని, సాయంత్రంలోగా పూర్తిస్థాయిలో ఈ కేంద్రంలో దానియాన్ని తరలించడం జరుగుతుందన్నారు. కుమ్మరి కుంట్లలో పూర్తిస్థాయిలో ధాన్యాన్ని లారీలకు షిఫ్ట్ చేయడం జరుగుతుందని అన్నారు. నర్సింహులపేట మండల కేంద్రంలో 200 మెట్రిక్ టన్నుల ధాన్యం ఉందని, రవాణాలో కొంత జాప్యం ఉన్నందున సంబంధిత కాంట్రాక్టర్లతో, రైస్ మిల్లర్లు,హమాలీలను తో సంబంధిత రైతులు ఆకుతోట రఘుపతి, బొమ్మ శెట్టి వెంకన్న, భూక్య సూక్య, తోట సురేష్, జాటోతు శ్రీను, తాడబోయిన వెంకన్న, లతో మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితులు వివరిస్తూ వారికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా లారీలను సమకూర్చారు, ఈ రోజు సాయంత్రం, రేపు ఉదయం లోగా ఈ కేంద్రంలో ధాన్యాన్ని మిల్లులకు తరలించడం జరుగుతుందని ఆయన వారితో చెప్పారు. ధాన్యం సేకరణ రవాణాపై అధికారులు తీసుకుంటున్న చర్యలను స్వయంగా చూసి రైతులు సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ రోజు సాయంత్రం, రేపు ఉదయం వర్షాలు పడే సూచన ఉన్నందున అందుకు తగిన విధంగా కేంద్రాల నిర్వహకులు రైతులు సిద్ధంగా ఉండాలని ఆయన సూచించారు.పూర్తిస్థాయిలో జిల్లా కలెక్టర్, ప్రత్యేక అధికారులు, యంత్రాంగం ధాన్యం కొనుగోళ్లపై నిమగ్నమై ఉందని రైతులు ఎలాంటి భయాందోళనలకు చెందాల్సిన అవసరం లేదని అన్నారు. ఇంకా ఏమైనా సమస్యలు ఉంటే జిల్లా కేంద్రంలోని కంట్రోల్ రూమ్ లో సంప్రదించాలని ఆయన కోరారు. ధాన్యం కేంద్రాలలో టార్పాలిన్స్, గన్ని సంచులు, ప్యాడీ క్లీనర్స్, అందుబాటులో ఉంచుకోవాలని అన్నారు. ఏలాంటి నిర్లక్ష్యం వహించిన సంబంధిత వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు, ఆయన వెంట జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి ప్రేమ్ కుమార్, డిఎం సివిల్ సప్లై కృష్ణవేణి, సంబంధిత తాసిల్దారులు, వ్యవసాయ శాఖ అధికారులు, సిబ్బంది ఉన్నారు.

# పిఏసిఎస్ సెంటర్లో వడ్ల దొంగతనం

**మాకు సంబంధం లేదంటూ ముఖం చాటిస్తున్న నిర్వాహకులు**

**నర్సింహులపేట మే 30 (ప్రజా జ్యోతి)**



పి ఏ సి ఎస్ సెంటర్ వడ్ల కొనుగోలు కేంద్రంలో ధాన్యాన్ని దొంగలు ఎత్తుకెళ్లి సంఘటన మహబూబాబాద్ జిల్లా నరసింహుల పేట మండలం కేంద్రంలో చోటు చేసుకుంది. ధాన్యం యజమాని అదే మండలానికి చెందిన జయపురం గ్రామం వాసి అయినా మందుల చంద్రయ్య తెలిపిన వివరాల ప్రకారం. గత మూడు నాలుగు రోజుల క్రితం తన ధాన్యాన్ని వడ్ల కొనుగోలు కేంద్రంలో నిల్వ ఉంచి నిర్వాహకుల దగ్గర తన పేరును నమోదు చేసుకుని సీరియల్ ప్రకారం తన ధాన్యాన్ని కాంత నిర్వహించవలసిందిగా కోరగా నిర్వాహకులు తనను పట్టించుకోకుండా గత మూడు రోజుల నుండి ఎన్నో ఇబ్బందులు గురిచేస్తూ ఉన్నారని దాన్లో భాగంగా గురువారం సాయంత్రం వరకు కూడా తన ధాన్యం దగ్గర ఉండి ఇంటికి వెళ్లానని మరుసటి రోజు శుక్రవారం తన ధాన్యం కాంట పెట్టించాలనే ఉద్దేశంతో వచ్చి చూడగా ధాన్యం రాసిన నుండి కొంత దాన్యం పోయినట్టుగా గుర్తించి వెంటనే వడ్ల కొనుగోలు కేంద్ర నిర్వాహకులు అయిన శివ, యాకయ్యలకు సమాచారం ఇవ్వగా ధాన్యం వద్దకు వచ్చి ధాన్యం చోరీకి గురైందని నిర్ధారణకు వచ్చారు. అందుకు రైతు నా ధాన్యం ఎలా పోయింది ఇక్కడ ధాన్యం కొనుగోలు కేంద్రంలో వాచ్మెన్ ఉన్నారా లేరా అని ప్రశ్నించగా అందుకు నిర్వాహకులు సరైన సమాధానం చెప్పకపోగా మీ ధాన్యం పోవడానికి మాకు ఏమి సంబంధం మమ్మల్ని ఏం చేయమంటారు అని నిర్లక్ష్యమైన సమాధానాలు ఇవ్వడంతో రైతు ఏం చేయాలో అర్థం కాక తను గత నాలుగు నెలలుగా ఎంతో కష్టపడి పంట పండించే తీసుకువస్తే తీరా నోటికందే టైంకి దొంగల పాలవడం తో రైతు ఎంతో ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి చర్యలు మరలా పునరావృతం కాకుండా నా లాగా ఇతర ఏ రైతు కూడా నష్టపోకుండా ఉన్నతాధికారులు వెంటనే వడ్ల కొనుగోలు కేంద్రం పిఏసిఎస్ సెంటర్ నిర్వాహకుల పై కఠిన చర్యలు తీసుకొని రైతులకు న్యాయం చేయాలని మందుల చంద్రయ్య కోరారు.

# అధికారులు శ్రేణులకు ఒక్క రూపాయి ఇవ్వద్దు...

**డబ్బులు అడిగితే నాకు ఫోన్ చేయండి ప్రభుత్వ విప్ డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ రామచంద్రనాయక్**

**సొంతిల్లు పేదవారి ఆత్మగౌరవ ప్రతీక**

**డోర్నకల్ మే 30 (ప్రజాజ్యోతి)**



పేదవారి ఆత్మగౌరవ ప్రతీక సొంత ఇల్లు అని ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ రామచంద్రనాయక్ తెలిపారు. డోర్నకల్ మండల కేంద్రంలో శుక్రవారం మొదటి విడతలో 267 ఇందిరమ్మ ఇళ్ల మంజూరి ఉత్తర్వులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ డోర్నకల్ శాసనసభ్యులు డాక్టర్ రామచంద్రనాయక్ మాట్లాడుతూ తాము ఇచ్చిన హామీ మేరకు ఇంటిస్థలం, భూమి పత్రాలు ఉన్న పేదలకు ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలు పంపిణీ చేశామని తెలి పారు. డోర్నకల్ నియోజకవర్గంలో 3500 ఇందిరమ్మ ఇళ్లకు మంజూరు పత్రాలు పంపిణీ చేస్తున్నామని వెల్లడించారు. నిర్ణీత సమయం, ప్రభుత్వం సూచించిన కొలతల ప్రకారం ఇల్లు నిర్మించుకొని సహాయం పొందాలన్నారు. 267 మంది లబ్ధిదారులను పారదర్శకంగా అర్హులుగా ఎంపిక చేసి ఉత్తర్వులు పంపిణీ చేశామని తెలిపారు.ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారులకు 4 దశలలో 5 లక్షల రూపాయల ఆర్థిక సహాయం అందుతుందని, 400చదరపు అడుగుల నుంచి 600 చదరపు అడుగుల లోపు ఇంటి నిర్మాణం చేసుకోవాలని స్పష్టం చేశారు. 4 దశలో గ్రీన్చానల్ ద్వారా ఆర్థిక సహాయం అందుతుం దని వెల్లడించారు. ఇసుక డంపుకు 3000 రూపాయలు చెల్లించి వాడి దగ్గర తీసుకోవాలని చెప్పారు. అలా వారు ఇవ్వకపోతే పోలీస్ వారికి తెలపండి అని చెప్పారు. విద్యార్థి లోకానికి నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు కల్పించామని పేర్కొన్నారు. ప్రతి నిరుపేద కుటుంబానికి రేషన్ కార్డులు ఇస్తూ రేషన్ కార్డుల ద్వారా ప్రతి ఒక్కరికి కేవలం ఒక రూపాయి కిలో బియ్యం చొప్పున సన్న బియ్యం కార్యక్రమం చేపట్టామని అన్నారు. డ్వాక్రా సంఘాల ద్వారా 55 కోట్లు వడ్డీ లేని రుణాలు అందజేశామని అన్నారు.200 కోట్లతో ఇంటిగ్రేటెడ్ పాఠశాల అదేవిధంగా అడ్వాన్స్ టెక్నాలజీ కాలేజీ కూడా రాబోతుందని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో,తహసీల్దార్ ఇమ్మానాయుల్, ఎంపీడీఓ శ్రీనివాస్ నాయక్, ఎంపీఓ మున్వర్ బేగ్, కోఆర్డినేటర్ కాలం రవీందర్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు బత్తుల శ్రీనివాస్ యాదవ్, మండల అధ్యక్షుడు డిఎస్ జగదీష్, పట్టణ అధ్యక్షుడు కాల సుమేర్ చంద్ జైన్, డైరెక్టర్ సాధనాల వెంకటేశ్వర్లు, నాయకులు మాద శ్రీనివాస్, శీలం శ్రీనివాస్, తాళ్లూరి హనుమ, కేశబోయిన కోటిలింగం కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ సంఘాలను బలోపేతం చేయాలి

**ఎవైఎస్ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ పుల్ల మల్లయ్య**



**గణపురం,ప్రజాజ్యోతి మే 30**

భారత రాజ్యాంగ పరిరక్షణకు గ్రామ స్థాయి నుండి అంబేద్కర్ సంఘాలను బలోపేతం చేస్తూ నేటి యువత ముందుకు రావాలని ఎ వై ఎస్ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ పుల్ల మల్లయ్య పిలుపునిచ్చారు.శుక్రవారం గణపురం మండల కేంద్రంలో అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షుడు శనిగరపు రాజేందర్ అధ్యక్షతన సమావేశం ఏర్పాటుచేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పుల్ల మల్లయ్య హాజరై మాట్లాడుతూ నిమ్న జాతి కులాల అభ్యున్నతికి కృషి చేసిన ప్రపంచ మేధావి భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగాన్ని మతోన్మాదుల నుండి రక్షించుకోవడానికి దేశవ్యాప్తంగా అన్ని గ్రామాల్లో ఉన్న యువత ముందుకు రావాలని అలాగే గ్రామ కమిటీలు వేసి సంఘాలను బలోపేతం చేయాలని అన్నారు మనుధర్మ శాస్త్రం ప్రకారం శూద్రుడు చదువుకోకూడదు మన దేవుడు అంబేద్కర్ రాజ్యాంగం రాసి ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ బహుజన వర్గాలకే చదువుకునే హక్కులు కల్పించారు 18 సంవత్సరాల నిండిన ప్రతి ఒక్కరికి ఓటు హక్కును కల్పించారని స్త్రీల కోసం ప్రత్యేక హక్కులు వారి స్వేచ్ఛ కోసం కార్మికుల కోసం ప్రత్యేక చట్టాలు భారత రాజ్యాంగం ఇచ్చిన స్వేచ్ఛ ద్వారా చదువుకున్న వారు ఇప్పుడు మనుధర్మ శాస్త్రాల సిద్ధాంతాలను నెత్తిన పెట్టుకొని భారత రాజ్యాంగాన్ని మార్చాలి అంటూ స్వేచ్ఛ హక్కులు కాలరాసే విధంగా ముందుకు పోతున్న సమాజాన్ని చూసి సిగ్గుపడాలో తెలియడం లేదని ఆయన అన్నారు. గణపురం మండల కమిటీ అధ్యక్షున్ని ఇదివరకే ఎన్నుకోవడం జరిగింది పూర్తి కమిటీ సభ్యులను మండలంలోని ప్రతి గ్రామం నుండి ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ నుండి జూన్ 01 ఆదివారం ఎన్ని కోవడం జరుగుతుందని తెలిపారు.గణపురం గ్రామ కమిటీ ని కూడా ఎన్నుకోవడం జరుగుతుందని ఎస్సీ ఎస్టీ బిసి వర్గాలు అందరూ పాల్గొనాలని ఈ సందర్భంగా ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో బిసి కల్లుగీత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు బత్తిని శంకర్ గౌడ్ ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ సభ్యులు రాస పెల్లి భద్రయ్య కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ మండల ప్రెసిడెంట్ ఆరుముళ్ళ ఎల్ల స్వామి మాజీ అధ్యక్షులు దూదపాక దుర్గయ్య ముప్పిడి శంకర్ దూదపాక శ్రీనివాస్ ఎలకపల్లి రమేష్ కుమ్మరి రవి దూదపాక పున్నం ఎంజపెల్లి రవికుమార్ కనకం తిరుపతి తదితరులు పాల్గొన్నారు.